www.pengundailynews.com

# పెన్ గన్

తెలుగు దిన పత్రిక





Published from : Hyderabad | హైదరాబాద్ | సంపుటి :10 | సంచిక :164 | శనివారం 18 జనవరి 2025 | పేజీలు :05 | వేల : 2.00

వారం వర్జ్యం:

**శ్రీ త్యాగరాజస్వామి ఆరాధన**

శనివారం, సూర్యోదయం: 6.50, సూర్యాస్తమయం: 6.03, శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంత ఋతువు, పుష్యమాసం, కృష్ణపక్షం, పంచమి: తె.6.43, శ్రీ త్యాగరాజస్వామి ఆరాధన, పూర్వఫల్గుణి: ప.2.56, వర్జ్యం: రా.10.47ల 12.32కు, రాహుకాలం: ఉ. 9.00ల 10.30కు, యమగండ కాలం: ప.1.30ల 3.00కు, దుర్ముహూర్తం: ఉ.6.50ల 8.20కు.



**మహేష్ సినిమా కోసమేనా?**


సైన్మాలో..

# సింగపూర్ ఐటిఇతో స్కిల్స్ వర్సిటీ ఎంఓయు

**- నైపుణ్యాల అభివృద్ధికి పరస్పర సహకారం - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**పర్యటన తొలి రోజే కీలక ఒప్పందం - సింగపూర్ విదేశాంగ మంత్రితో భేటీ**

హైదరాబాద్,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి విదేశీ పర్యటనకు తొలిరోజే విశేష స్పందన లభించింది. నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పనిచేసేందుకు తెలంగాణలోని ప్రతిష్టాత్మక 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, సింగపూర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటిఇ) పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. త్వరలోనే ఐటిఇ ప్రతినిధి బృందం హైదరాబాద్ను సందర్శించనున్నట్లు వెల్లడిం చింది. 'తెలంగాణ రైజింగ్ టీమ్' శుక్రవారం సింగపూర్లో పర్యటించింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి వెంట ఐటి పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, టిజిఐఐసి మేనేజింగ్ డైరెక్టర్ విష్ణువర్ధన్, సిఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్రెడ్డి,యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ విఎల్ బిఎస్ ఎస్ సుబ్బారావు ఈ బృందంలో ఉన్నారు. తొలి రోజునే



తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటిఇ) క్యాంపస్ నన్ను సందర్శించింది. అక్కడ నిర్వహిస్తున్న స్కిల్ డెవెలప్మెంట్ కోర్సులు, అధునాతన సదుపాయాలను పరిశీలించింది. అక్కడ శిక్షణను అందిస్తున్న దాదాపు 20 రంగాలకు చెందిన నిపుణులు కాలేజీ సిబ్బందిని కలిసి మాట్లాడారు. - తరువాయి 2 లో..

# వ్యవసాయంపై కార్పొరేట్ పడగ

**ఊతమిస్తున్న మోదీ సర్కార్ కుట్రలో భాగమే నూతన ఒప్పందాలు రైతాంగ ఉద్యమాలతోనే వ్యవసాయ రంగ పరిరక్షణ**



ఖమ్మర్,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : యావత్ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కబళించిన కార్పొ రేట్ సంస్థల కన్ను ఇప్పుడు వ్యవసాయ రంగంపై పడింది. సాగు భూమిని తమ ఆక్రమణలోకి తెచ్చుకోవడం ద్వారా ఈ దేశాన్ని - తరువాయి 2 లో..

**చలికాలం**

| | కనిష్ఠం' | గరిష్ఠం |
|---|---|---|
| ఆసిఫాబాద్ | 13.1 | 30.3 |
| సంగారెడ్డి | 13.4 | 30.5 |
| రంగారెడ్డి | 13.5 | 28.0 |
| వికారాబాద్ | 13.8 | 27.3 |
| మహబూబ్నగర్ | 14.7 | 30.0 |
| కామారెడ్డి | 15.1 | 31.0 |
| రాజన్న సిరిసిల్ల | 15.3 | 29.0 |
| నాగర్ కర్నూల్ | 15.4 | 30.0 |
| భూపాలపల్లి | 15.5 | 29.5 |
| కరీంనగర్ | 15.5 | 29.0 |

**కోడిగుడ్ల ధరలు**

**హోల్ సేల్ / రిటైల్ 5.50**

హైదరాబాద్ 475-00

వరంగల్ 477-00

డజను గుడ్లు రూ.72-00



**బులియన్ ధరలు**



హైదరాబాద్

(24క్యారెట్లు) 81,270

(22క్యారెట్లు) 74,500

**వెండి** (కేజీ)

హైదరాబాద్

1,04,000



# సకాలంలో నిధులు ఖర్చు

**ఎస్సి, ఎస్టి సబ్ ప్లాన్ చట్టం ప్రకారం శాఖల వారీగా ప్రతినెలా ఖర్చు వివరాలు వెల్లడించాలి : సమీక్షా సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి**

హైదరాబాద్,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : ప్రతి శాఖలో ఎస్సి, ఎస్టి సబ్ ప్లాన్ చట్టం ప్రకారం నిధులు సకాలంలో ఖర్చు చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సబ్ ప్లాన్ చట్టం ప్రకారం అందుబాటులో ఉన్న నిధులను సంపూర్ణ స్థాయిలో వినియోగించాలని, చేస్తున్న వ్యయం వివిధ వర్గాల్లో ఆదాయం బాగా పెరిగేలా, ఆస్తులు మరింత సమర్థవంతంగా నిర్వహించేలా అధికా రులు ప్రణాళికలు రూపొందించాలని డిప్యూటీ సిఎం అధికారులను ఆదేశించారు. వీటికి సంబంధించిన పూర్తి వివరాలతో ఈనెల 23న నిర్వహించనున్న సమా వేశానికి రావాలని అధికారులను కోరారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో శుక్రవారం ఎస్సి,ఎస్టి సబ్ ప్లాన్ చట్టం అమలు తీరుపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సిఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. సబ్ ప్లాన్ చట్టం ప్రకారం శాఖల వారీగా చేసిన ఖర్చు వివరాలను ప్రతి నెలరోజులకు ఒక సారి వెల్లడించాలని అధికారులను ఆయన ఆదేశిం చారు. సబ్ ప్లాన్ చట్టం కోటా ప్రకారం ఇప్పటివరకునిధులు ఖర్చు చేయని శాఖల అధికారులు రానున్న రెండు నెలల్లో లక్ష్యాన్ని చేరుకునేందుకు ఎటువంటి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని వివిధ శాఖల అధికా రులను డిప్యూటీ సిఎం ప్రశ్నించారు. బడ్జెట్ యేతర నిధులు ఖర్చు చేసే సమయంలోనూ ఎస్సి, ఎస్టి సబ్ ప్లాన్ చట్టం ప్రకారం జనాభా దామాషాలో నిధుల ఖర్చు జరిగిందా? లేదా? అందుకు సంబంధించిన సంపూర్ణ సమాచారం అందించాలని అధికారులను డిప్యూటీ సిఎం భట్టివిక్ర



మార్క ఆదేశించారు. అమలుకు సంబంధించి గత ఎనిమిది సంవత్సరా లుగా క్షేత్రస్థాయిలో వివిధ శాఖల్లో అధ్యయనం చేసిన సెస్ నివేదికను సమావేశంలో సంబంధిత అధికారులు ప్రదర్శించారు. సెస్ అధికారులు పరిశీలించిన అంశాలు, ఆ అంశాల విషయాల్లో అధికారులు సాధించిన ఫలితాలను డిప్యూటీ సిఎం ఆరా తీశారు. నివేదికలను ఫైనాన్స్, ప్లానింగ్ శాఖ అధికారులకు అందజేసి వారితో తరచూ సమావేశం కావాలని సెస్ అధికారులను ఆదేశించారు. అటవీ భూముల్లో సోలార్ పవర్ ద్వారా - తరువాయి 2 లో..

**కొంటె కోణం**




కాంట్రాక్టర్ కదా అని పనిచేసి పెట్టా.. సూట్కేస్ ఇచ్చిపోతే ఆమ్యామ్యా అనుకున్నా.. వాడికి సూట్కేసుల కంపెనీకూడా ఉందని తెలియదు!

# 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

న్యూఢిల్లీ,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : పార్లమెంట్ తొలి విడత బడ్జెట్ సమావే శాలు ఈ నెల 31వ తేదీ నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు జరిగే అవకాశాలున్నాయి. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1వ తేదీన 8వ సారి బడ్జెట్ను ప్రవేశపెట్టనున్నారు. సంప్రదాయం ప్రకారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ నెల 31వ తేదీన లోక్సభ, రాజ్యసభ సంయుక్త సమావేశంలో ప్రస ంగించడంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవు తాయి. అదే రోజున ఆర్థిక సర్వేను కూడా ప్రవేశపెట్ట నున్నారు. అదే విధంగా రెండవవిడత బడ్జెట్ సమావేశాలు మార్చి రెండవ వారం, ఏప్రిల్ తొలి వారంలో జరగనున్నాయి. మార్చి 10వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగే అవకాశాలు ఉన్నాయి. తొలి విడత బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి

**ఫిబ్రవరి 31న బడ్జెట్**



ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఉభయసభల్లో చర్చ జరగనుంది. లోక్సభ, రాజ్యసభలోనూ ప్రధాని సమా ధానంతో ఈ సమావేశాలు ముగియనున్నాయి. బడ్జెట్పై సామాన్యుల ఆశలు : కేంద్ర బడ్జెట్పై సామా న్యుల్లో, వేతన జీవుల్లో అంచనాలు భారీగా పెరుగుతు న్నాయి. అందుకనుగుణంగా ఈసారి పన్ను చెల్లింపుదారులకు ఊరటనివ్వాలని కేంద్రం భావిస్తున్నట్లు సమాచారం. ఇలా చేయడం వల్ల సామాన్యుల కొనుగోలు శక్తి పెరిగి, వృద్ధికి ఊతం లభిస్తుందని ప్రభుత్వం యోచిస్తోంది. ఫలితంగా ప్రత్యక్ష పన్నులు, జిఎస్టీ వసూళ్లు పెరిగి, ఖజానాకు పెద్ద మొత్తంలో రాబడి వస్తుం దని ప్రభుత్వం ఆశిస్తోంది. వేతన జీవులకు ఎలా ఊరట కల్పించాలనే అంశంపై కేంద్రం చాలా విషయాలను పరిశీలనలో ఉన్నట్లు సంబంధిత వర్గాలు

# సింగపూర్ ఐటిఇతో స్కిల్స్ వర్సిటీ ఎంఓయు

ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. హైదరాబాద్ లోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటుచేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కోరారు. వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు మార్కెట్ డిమాండ్కు అనుగుణంగా వివిధ కోర్సులు నిర్వహిస్తున్న తీరును ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. నైపుణ్యాల అభివృద్ధి (స్కిల్ డెవలప్ మెంట్) శిక్షణలో భాగస్వామ్యం కోసం పరస్పర సహకారం అందించాలని కోరారు. ఐటిఇ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో కలిసి పనిచేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. చర్చల అనంతరం నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పనిచేసేందుకు ఐటిఇ, స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందంపై యూనివర్సిటీ విసి సుబ్బారావు, సింగపూర్ ఐటిఇ ప్రతినిధి బృందం తరపున అకడిమిక్, అడ్మిన్ సర్వీసెస్ డిప్యూటీ డైరె క్టర్ పర్వేందర్ సింగ్, ఐటి ఎడ్యుకేషన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ సంతకాలు చేశారు. 'తెలంగాణ రైజింగ్ టీమ్'కు ఘన స్వాగతం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, మంత్రి శ్రీధరాబాబుతో పాటు రాష్ట్ర ప్రతినిధి బృందానికి శుక్రవారం ఉదయం సింగపూర్ విమానాశ్రయంలో తెలంగాణ ప్రవాసులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు, శాలువా లతో బృందాన్ని తెలంగాణ ప్రవాసులు సన్మానించి శుభాకాంక్షలు తెలు పుతూ సందడి చేశారు. సిఎం బృందం పర్యటన విజయవంతం కావాలని వారు ఆకాంక్షను వ్యక్తం చేశారు. సింగపూర్ విదేశాంగ మంత్రితో సిఎం రేవంత్రెడ్డి బృందం భేటీ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నేతృత్వంలో ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారుల బృందం శుక్రవారం ఉదయం తొలి రోజు పర్యటనలో భాగంగా సింగపూర్ విదేశాంగ మంత్రి వివియాన్ బాల కృష్ణన్తో భేటీ అయ్యారు. వివియాన్ బాలకృష్ణన్తో సిఎం బృందం విస్తృత చర్చలు జరిపింది. మౌలిక సదుపాయాల అభివృద్ధి, నదుల పునరుజ్జీవనం, నీటి వనరుల నిర్వహణ, హరిత ఇంధనం, పర్యాటకం, విద్య, నైపుణ్యాల అభివృద్ధి, ఐటి పార్కుల అభివృద్ధి అంశాలపై చర్చలు జరిపారు. విస్తృత సహకారంతో పాటు పలు అంశాల్లో దీర్ఘకాలిక భాగస్వామ్యాలపై ముఖ్యమంత్రి ఈ చర్చల్లో ప్రధానంగా దృష్టి సారించారు. మూడు రోజుల సింగపూర్ పర్య టన అనంతరం స్విట్జర్లాండ్లోని దావోస్ వేదికగా జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో ముఖ్యమంత్రి బృందం పాల్గొంటుందని ముఖ్యమంత్రి కార్యాలయం తెలియజేసింది.

# వ్యవసాయంపై కార్పొరేట్ పడగ

ముందుకు సాగు తున్నాయి. ఈ ఎత్తుగడకు కార్పొరేట్ల చుట్టం కేంద్రంలో మోదీ సర్కార్ యథాశక్తి సహకరిస్తుంది. కేంద్ర ప్రభుత్వ విధానాలతో వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకుపోతున్నది. జాతీయ స్థూల ఉత్పత్తి గణనీయమైన వాటా కలిగిన వ్యవసాయ రంగం క్రమేపి తన వాటాను కోల్పోతూ వస్తుంది. 1980 దశకం ప్రారంభంలో జాతీయ స్థూల ఉత్పత్తి (జిడిపి)లో 36శాతం వాటా కలిగిన వ్యవసాయ రంగం 1990 నాటికి 29.6 శాతా నికి పడిపోయింది. 2022%-%23లో వ్యవసాయ రంగ వాటా కనిష్ట స్థాయికి 21.1 శాతానికి పడిపోయింది. దేశ జనాభాలో సగానికి పైగా ప్రజలు ఆధారపడిన వ్యవసాయ రంగం వాటా తగ్గుదల దేశ ఆర్థిక రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతూ వచ్చింది. పాలకులు వ్యవసాయ రంగానికి కేటాయింపులు తగ్గించడం, సబ్సిడీలను ఎత్తివేయడంతో పాటు గిట్టుబాటు ధరలు కల్పించడంలో ఘోరంగా వైఫల్యం చెందారు. వ్యవసా యేతర రంగాల్లో వస్తువును ఉత్పత్తి చేసిన వారు ఖర్చు, పెట్టు బడి, లాభం ఆధారంగా వస్తువు ధర నిర్ణయించుకునే అవకాశం కల్పించిన పాలకులు రైతుకు మాత్రం ఆ అవకాశం ఇవ్వలేదు. పెట్టుబడి ఆధారంగా మద్దతు ధరను నిర్ణయించాలని రైతులు ఎన్నో ఆందోళనలు చేసినా ఫలితం దక్కలేదు. జయతి ఘోష్, స్వామినాథన్ సహా పలు కమిషన్లు వ్యవసాయ రంగంపై అధ్య యనం చేసి ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలు, సిఫారసులలో ఏ నివేదికను పట్టించుకోలేదు. ఏ సిఫారసును అమలు చేయలేదు. గత పాలకులు వ్యవసాయ రంగాన్ని విస్మరించారు కాని వ్యవసాయ రంగాన్ని మరొకరికి అప్పగించే పని చేయలేదన్నది వాస్తవం. ఆ పనిని ఇప్పుడు మోదీ సర్కార్ చేస్తున్నది. దేశంలో రైతులను భూమి నుంచి తరిమేసే కుట్రకు తెరలేపింది. వ్యవసా యోత్పత్తులకు సంబంధించి స్వేచ్ఛ వాణిజ్యం, అపరిమిత నిల్వలు, వ్యవసాయ రంగంలో సాగు ఒప్పందాలు భారతదేశ వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపడంతో పాటు రైతులను కుదేలు చేస్తుంది. అందువల్ల దేశ వ్యాప్తంగా రైతాంగం నూతన సాగు చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుతుంది. స్వేచ్ఛా వాణిజ్యం, నిల్వలు, ఒప్పందాలు వ్యవసాయ రంగాన్ని శాసించే ప్రక్రియలు. వ్యవసాయ రంగానికి ప్రోత్సాహకాలు ఇచ్చి ఆదు కోవాల్సిన పాలకులు తద్విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. వ్యవ సాయానికి ప్రకృతి సహకరించడం లేదు. అతివృష్టి అనావృష్టి నడుమ పంటలు ఎండిపోవడమో, కొట్టుకుపోవడమో జరుగు తుంది. గడిచిన దశాబ్ద కాలంలో నియంత్రణ లేని తెగుళ్ల వ్యవ సాయ రంగ సగటు ఉత్పత్తిని తగ్గించడమే గాక క్రిమిసంహారక, రసాయనిక ఎరువుల వాడకం పెరిగి పెట్టుబడి రెట్టింపు అయ్యింది. దశాబ్ద కాలంగా ప్రభుత్వం ఇచ్చిన ఏ నినాదం, ఏ విధానం వ్యవసాయ రంగాన్ని ఆదుకోలేకపోయాయి. గతంలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు రైతుకు ఆర్థికంగా దన్నుగా నిలిచేవి. ఇప్పుడు అప్పటి వ్యవసాయ అనుబంధ పరిశ్ర మలు ఇప్పుడు ప్రధాన పరిశ్రమలుగా మారాయి. పాడి, కూరగాయల సాగు, కోళ్లు, పశు పెంపకం నుంచి రైతులు క్రమేపి వైదొలుగుతున్నారు. వ్యవసాయంపై ఆధారపడిన రైతు ఆర్థికంగా బలహీనపడుతుండగా అదే సమయంలో భూమి ధర రికార్డు స్థాయిలో పెరుగుతుంది. ప్రస్తుత ధరల నేప థ్యంలో లక్ష లు పోసి భూమి కొనే స్థితిలో రైతులు లేరు. వ్యవసాయానికి లాకీ అయిన భూమి వ్యవసాయేతర రంగాలకు చెందిన సంపన్న వర్గాల చేతుల్లోకి వెళ్తుంది. ఇప్పుడు పెద్ద పెద్ద భూ కమతాలు వెలుస్తున్నాయి. వందల ఎకరాల వైపు కార్పొరేట్లు ఆలోచన చేస్తున్నారు. కార్పొరేట్ వ్యవసాయాన్ని పాల కులు ప్రోత్సహిస్తున్న పరిస్థితి రైతులకు శాపంగా మారింది. కార్పొరేట్ వ్యవ సాయ రంగం అత్యంత ప్రమాదకరంగా మారే ప్రమాదం ఉంది. ప్రధా నంగా ఆహార పదార్థాల ధరలపై నియంత్రణను ప్రభుత్వం కోల్పోయి దాసోహం అనే పరిస్థితి దాపురిస్తుంది. పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బం దులు పడతారు. కార్పొరేట్ సాగులో యంత్రాలే ప్రధానం కావడంతో గ్రామీణ ప్రాంతంలో సాగుపై ఆధారపడిన వారు ఉపాధి కోల్పోతారు. ఇది దేశ భవిష్యత్తుకు అత్యంత ప్రమాదకరం. ఇంత ముప్పు ఉందని తెలిసినా బిజెపి కార్పొరేట్ శక్తులను ప్రోత్సహించడం వెనక ఆ పార్టీ స్వార్థం, మోదీ మిత్రుత్వం తప్ప మరొకటి కాదు. తన మిత్రులకు నష్టం వాటిల్లరాదనే దేశ వ్యాప్తంగా రైతులు ఆందోళన చేస్తున్నా కేంద్రం పట్టించుకోవడం లేదు. ఆమ రణ దీక్షలు ఈ ప్రభుత్వం దృష్టిలోకి రావడం లేదు. బలమైన రైతాంగ ఉద్య మాలే వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ పడగ నుంచి కాపాడతాయి.

# సకాలంలో నిధులు ఖర్చు

భూముల్లో వెదురు, అవకాడో, పామాయిల్ వంటి వాటితోపాటు అంతర పంటల సాగు ప్రాజెక్టులు డిజైన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనులను అనుసంధానం చేసుకోవాలని డిప్యూటీ సిఎం సూచించారు. ఈ ప్రయత్నం ద్వారా అడవులను సంరక్షించడంతో పాటు ఆదివాసి, గిరిజన రైతులకు ఆదాయాలు పెరుగుతాయని తెలిపారు. మూసీ పునరుజ్జీవనం కార్యక్రమంలో నిర్వాసితులవుతున్న ఎస్సి, ఎస్టి మహిళలను గుర్తించి స్వయం సహాయక సంఘ సభ్యులుగా చేర్పించి వారికి వడ్డీలేని రుణాలు అందించి వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో ఎస్సి, ఎస్టి స్వయం ఉపాధి పథకాలు విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలు, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రవాణా వాహనాలు, క్లీనింగ్ యంత్రాలు వివిధ వర్గాలకు అందించాలని సూచించారు. ఇందిర జల ప్రభ, మరమ్మతులకు గురైన ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించి ఎస్సి, ఎస్టి రైతులకు ఆర్థిక చేయూతను అందించాలని డిప్యూటీ సిఎం అధికారులను ఆదేశించారు. ఆర్థిక సంవత్సరంలో సబ్ ప్లాన్ చట్టం ప్రకారం నిధులు ఖర్చు చేసేందుకు వివిధ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీలతో ఎస్సి, ఎస్టి శాఖల ప్రిన్సిపల్ సెక్ర టరీలు సమావేశమై ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. సమావే శంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీలు రామకృష్ణారావు, వికాస్ రాజ్, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దానకిషోర్, ఎస్సి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్ర టరీ శ్రీధర్, ఎస్టి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కుటుంబంలో అందరిపై కేసులు ఉన్నాయి



హైదరాబాద్, జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : కల్వకుంట్ల కుటుంబంలో అందరిపై కేసులు ఉన్నాయని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది మాత్రమే అయిందని, కానీ బీఆర్ఎస్ మాత్రం ఓర్వలేకపోతోందని మండిపడ్డారు. తమపై ఉన్న కేసుల గురించి కల్వకుంట్ల కుటుంబం ఇప్పుడు ఎందుకు భయపడుతుందో అర్థం కావడం లేదన్నారు. ఫార్ములా ఈ-రేసింగ్ కేసులో ఆర్బీఐ అనుమతులు లేకుండా డబ్బులు మళ్లించారని ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద పెట్టింది లొట్టపీసు కేసే అయితే ఏసీబీ, ఈడీ ఎందుకు వచ్చాయో చెప్పాలన్నారు. మద్యం పాలసీ, ఫార్ములా ఈ-రేసింగ్ వంటి కేసులతో ఢిల్లీలో తెలంగాణ పరువును తీశారని ధ్వజమెత్తారు. ఫార్ములా ఈ-రేసింగ్ కేసులో కేసీఆర్ 'నీకది-నాకిది' అనే తీరులో వ్యవహరించారని ఆరోపించారు. కేటీఆర్కు బాండ్ల రూపంలో రూ.40 కోట్లు తిరిగి వచ్చాయన్నారు.

## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

పేర్కొన్నాయి. కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చడం ఇందులో ఒకటి. గతేడాది బడ్జెట్ లో కొత్త పన్ను విధానంలో రూ.50,000గా ఉన్న స్టాండర్డ్ డిడక్షన్ను రూ. 75,000కు కేంద్రం పెంచింది. ఈ మొత్తాన్ని మరింత పెంచడం కేంద్రం ముందున్న ఎంపికల్లో ఒకటి. ప్రస్తుతం రూ.15 లక్షల పైబడి వార్షికాదాయం పొందుతున్న వారికి 30 శాతం పన్ను వర్తిస్తోంది. ఈ మొత్తాన్ని రూ.18 లక్షలు, రూ.20 లక్షలు పైన సంపాదిస్తున్న వారికి మాత్రమే వర్తింపజేయాలని కేంద్రం ఆలోచనగా ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. కాగా, 202324 ఆర్థిక సంవత్సరంలో 8.2 శాతం వృద్ధిని నమోదు చేసిన భారత ఆర్థిక వ్యవస్థ... 202425లో 6.4 శాతం మాత్రమే వృద్ధిని నమోదు చేయొచ్చని కేంద్ర గణాంక కార్యాలయం అంచ నాలను వెలువరించింది. ఆర్బీఐ కూడా 6.6 శాతం వృద్ధిని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో 2025 బడ్జెట్లో వృద్ధికి ఊతమిచ్చే చర్యలు చేపట్టా చ్చన్న అంచనాలు పెరుగుతున్నాయి.

## చేవెళ్లలో త్వరలో ఉపఎన్నిక రాబోతుంది



హైదరాబాద్, జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : చేవెళ్ల నియోజకవర్గంలో త్వరలో ఉపఎన్నిక రాబోతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జోస్యం చెప్పారు. రంగారెడ్డి జిల్లా షాబాద్లో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... చేవెళ్లలో ఉపఎన్నిక రానుందని, ఆ సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను రైతులు, ఆడబిడ్డలు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల నియోజకవర్గం ప్రజలు కేసీఆర్కు ఓటేయడంతో ఇక్కడి ఎమ్మెల్యే గెలిచాడని, కానీ ఇప్పుడా ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి చంకలో దూరాడని మండిపడ్డారు. నియోజకర్గం అభివృద్ధి కోసం అధికార పార్టీలో చేరానని కబుర్లు చెబుతున్నారని విమర్శించారు. మరి ఏడాది పాలనలో ఆరు గ్యారెంటీలు అమలయ్యాయా? రైతుబంధు, రుణమాఫీ, రైతుబీమా అమలయ్యాయా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి నోట అన్నీ అబద్ధాలే వస్తున్నాయని, మందికి పుట్టిన బిడ్డలను మా బిడ్డలు అని చెప్పుకుంటున్నారని విమర్శించారు. కేసీఆర్ హయాంలో వచ్చిన 44 వేల ఉద్యోగాలను తాము ఇచ్చినట్లుగా రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ రైతు భరోసా జమ చేయాలని, లేదంటే రేపు జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు వీపు చింతపండు చేస్తారన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు తాము పోరాటం చేస్తామన్నారు.

## హైవేలపై పొగ పగపట్టింది.. వాహనదారులకు చుక్కలు చూపిస్తోంది..



హైదరాబాద్, జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : హైవేలపై పొగ పగపట్టింది. బారెడు పొద్దెక్కినా విజుబులిటీ లేక వరుస ప్రమాదాలు చోటు చేసుకోవడం%ొ%పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోవడం పరిపాటిగా మారుతోంది. చలికాలంలో మంచుకురియడం కామనే. కానీ ఇది పొగమంచు. వాయుకాలుష్యంతో ఢిల్లీ ఎలా అతలాకుతలమవుతోందో..అలాంటి పరిస్థితులే మన వరంగల్ హైవేపై కనిపిస్తున్నాయి. నిత్యం ఎన్నో ప్రమాదాలు చూస్తుంటాం%ొ% ఘోర రోడ్డు ప్రమాదాల గురించి వింటుంటాం.. కానీ చలి కాలంలో తెల్లవారుజామున జరుగుతున్న రోడ్డు ప్రమాదాల సంఖ్య కలవర పెడుతోంది.. ముఖ్యంగా ప్రమాదాలు అర్ధరాత్రి నుంచి ఉదయం 8 లోపు ఎక్కువగా జరుగుతున్నాయి. కారణం%ొ%పొగమంచు ఈమధ్యనే సంక్రాంతి సెలవులు ముగించుకుని తిరుగుప్రయాణం అయిన వాహనదారులకు పొగమంచు చుక్కలు చూపిస్తోంది. దట్టంగా అలుముకున్న పొగమంచుతో వరంగల్..అలాగే కొన్ని అర్బన్ ఏరియాల నుంచి హైదరాబాద్కు వచ్చే వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. పొగ మంచు బాగా ఉండడంతో వాహనాలను కొంతమంది హైవే పక్కనే ఆపి పరిస్థితి మెరుగయ్యాక ప్రయాణం అవుతున్నారు. మరికొంతమంది విజుబులిటీ లేకపోయినా ఓవర్ స్పీడ్తో వాహనాలను నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. మరికొంత మంది పార్కింగ్ లైట్స్ వేసుకొని నెమ్మదిగా తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. రోజు వాకింగ్ చేస్తున్నవాళ్లు సైతం పొగమంచు తో ఇబ్బంది పడ్డారు. అసలీ పొగమంచు ఏర్పడడానికి వాయు కాలుష్యమే కారణమని నిపుణులు చెబుతున్నారు. గాలిలోని కాలుష్యంతో మంచు కలిసి అది భూఉపరితలంపై పేరుకుపోయి, పొగ మంచు గా ఏర్పడుతుందని చెబుతున్నారు. ఎండ వచ్చే వరకు అది అలానే గాలిలో తేలుతూ ఉంటుంది. సూర్యకిరణాలు పడితే క్రమేపీ మంచు కరిగిపోయి, అందులోని కాలుష్యం పైకి పోతుంది. పొగపూర్తిగా కరిగిపోయాక వాహనదారులు ప్రయాణాలు చేస్తే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం



జహీరాబాద్,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : నేడు డయల్ యువర్ ఆర్టీసీ డిఎం నిర్వహించనున్నట్లుజహీరాబాద్ డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీకి సంబంధించిన సందేహాలు, సలహాలు, సూచనల కోసం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు 9959226269 నెంబర్ కు తెలియజేయాలి అని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో మహేబూబ్ సుభాని ఉర్స్ ఉత్సవాలు



జహీరాబాద్,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా శాసనసభ పరిది పట్టణంలోని సుభాష్ గంజ్ మహేలలో గల ప్రసిద్ధిగాంచిన మహేబూబ్ సుభాని దర్గాలో ఉర్స్ ఉత్సవాలు ఘనంగా జరిగింది. ఉర్స్ ఉత్సవాల్లో భాగంగా సయీద్ సాహెబ్ ఇంటి నుంచి దర్గా వరకు గంధం తీసుకెళ్లి భక్తి పాటలతో దర్గాకు చేరుకొని చదర్ సమర్పించి గంధం ఎక్కించి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సయీద్ సాహెబ్ మాట్లాడుతూ తమ పూర్వీకుల కాలం నుంచి మహేబూబ్ సుభాని దర్గాలో భక్తిశ్రద్ధలతో చదర్ సమర్పించి గంధం ఎక్కించే అనవాయితిని రాబోయే రోజుల్లో కూడా కొనసాగిస్తామని, మహేబూబ్ సుభాని ఆశీస్సులతో లోకకల్యాణం జరిగి ప్రతిఒక్కరు సుఖ సంతోషాలతో ఉండి, రైతులందరు పాడి పంటలతో కళకళలాడలని అన్నారు. కార్యక్రమంలో నవాబ్ జీలని సాహెబ్, మొహమ్మద్ పాష, మొహమ్మద్ నబి, మొహమ్మద్ నూర్, మొహమ్మద్ అజ్మత్, మాక్సుద్ అలీ, మొహమ్మద్ అలీ, అబ్దుల్లా సిద్దిఖీ, సైఫ్ శేకపూర్, ఖాజా పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి లో జరిగే సిపిఎం పార్టీ రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయండి



హత్నూర,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరిగే సిపిఎం పార్టీ రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ పిలుపుమేరకు శుక్రవారం హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ లో పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల నాయకులు బి మహిపాల్ మాట్లాడుతూ, ఎక్కడ ప్రజా సమస్య ఉంటే అక్కడ,ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ, నేనున్నానంటూ అండగా నిలిచి బాధితులకు భరోసానిస్తున్న సిపిఎం పార్టీ, ఉద్యమాల దిక్సూచి పోరాటాల సారధి కష్టజీవుల గొంతుక, నిరంతరం ప్రజా సమస్యల గురించి కొట్లాడే వారికి అండగా నిలిచే పార్టీ సిపిఎం పార్టీ, అలాంటి పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభలు సంగారెడ్డిలో జరుగుతున్నందున, 25 నాడు జరిగే భారీ బహిరంగ సభను పాల్గొని విజయవంతం విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు కే శేఖర్, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



సంగారెడ్డి,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రధాన పథకాలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు క్షేత్ర స్థాయిలో నిర్వహించబడుతున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం ఆమె చౌటకూర్ మండలంలోని సుల్తాన్పూర్, సరాఫ్ పల్లి గ్రామాలను సందర్శించి, సర్వే బృందాల పనితీరును తనిఖీ చేశారు. సర్వే కోసం నియమించిన బృందం లోని సిబ్బంది అందరు వచ్చారా లేదా అని పరిశీలించారు. సర్వే కోసం నియమించిన బృంద అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ సర్వే లో తప్పులు లేకుండా భాద్యతతో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలంటూ అధికారుల ను ఆదేశించారు . ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియలో సరైన డేటాను సేకరించాలని అన్నారు . ఎటువంటి తప్పిదాలు జరగకుండా ఖచ్చితత్వంతో ఈ ప్రక్రియను నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు. సుల్తాన్పూర్ ,సరాఫ్ పల్లి గ్రామాలలో కలెక్టర్ స్వయంగా పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, వారి పరిస్థితులను సమీక్షించారు. లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితి, వారికి ఉన్న వ్యవసాయ భూమి, కుటుంబం సభ్యుల వివరాలు, పథకాలకు అర్హత వంటి అంశాలను ఆమె సర్వే బృందాలతో కలిసి పరిశీలించారు. సర్వే ప్రక్రియలో ప్రజలను స్థానిక నాయకులను భాగస్వాములుగా చేసి, ప్రజలతో నేరుగా మమేకమవడం ద్వారా తగిన సమాచారం సేకరించాలని , ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా చూడటమే మీ కర్తవ్యం అని కలెక్టర్ బృందాలకు సూచించారు. రైతు భరోసా పథకం ద్వారా చిన్న రైతులకు, పేద రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ పథకం ద్వారా లక్షలాది మంది రైతులకు లబ్ధి చేకూర్చే ప్రయత్నంలో భాగంగా, అర్హులైన రైతులను గుర్తించేందుకు సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టాయి. ఇందిరమ్మ ఇళ్లు పథకంలో గృహిణులకు నివాసాలను అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సంక్షేమాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు . సర్వే బృందాల పనితీరును సమీక్షించిన కలెక్టర్, జాప్యం లేకుండా త్వరితగతిన సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే పూర్తిగా పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చూడాలి. సర్వే ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించండి అని ఆమె సర్వే సిబ్బందికి సూచించారు. , సర్వే బృందాలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, తగిన సూచనలు చేశారు . కలెక్టర్ వెంట అందోల్ ఆర్డీఓ పాండు , తహసీల్దార్ కిరణ్ కుమార్ సంబంధిత తదితరులు ఉన్నారు.



# రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు అవసరం




**- ప్రజలను ఓటర్లుగా మాత్రమే చూస్తున్న పాలకులు**

**- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య**

సంగారెడ్డి ప్రతినిధి,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు రావాల్సిన అవసరముందని, ఆ దిశగా సంగారెడ్డిలో జరగబోయే సీపీఐఎం రాష్ట్ర 4వ మహాసభల్లో సమరశీల పోరాట కర్తవ్యాలను రూపొందించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. శుక్రవారం కేవల్ కిషన్ భవన్లో నిర్వహించిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, జ్యోతితో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్లు, బీజేపీ పదేళ్లు, కాంగ్రెస్ 13 నెలల పాలలు పాలించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను ఓటర్లుగా మాత్రమే చూశాయని ఏనాడూ వారిని ప్రజలుగా గుర్తించలేదన్నారు. ప్రజల జీవితాల్లో పెను మార్పులు తీసుకొచ్చేందుకు దోహదపడే ఏ ఒక్క మంచి నిర్ణయం, పథకాలు అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో ఉన్న కోటీ 30 లక్షల మంది కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. పైగా కేంద్రంలోని ప్రధాన మంత్రి మోడీ మాత్రం రోజుకు రూ.178 రూపాయల వేతనం సరిపోతుందంటూ జీవో జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఏలాంటి ఆర్థిక భారం పడకపోయినా కార్పొరేట్లు, పెట్టుబడిదారుల లాభాల కోసం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడానికి ఇష్టపడట్లేదన్నారు. ఎన్నికల ముందు కౌలు రైతులకు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు పైసా సాయం చేయలేదన్నారు. కౌలు రైతులకు కనీసం గుర్తింపు కార్డుల్ని కూడా ఇవ్వట్లేదన్నారు. గ్రామీణ పేదలకు వంద రోజుల పని దినాలు గ్యారంటీ చూపడంలోనూ వైఫల్యముందన్నారు. ధరలు ఆకాశనంటినా ప్రభుత్వాలకు పట్టించులేదన్నారు. రాష్ట్రంలో లక్ష కుటుంబాలు సొంతిళ్లులేక గుడిసెలేసుకుని పోరాడితే వారికి స్థలం, ఇండ్లు ఇవ్వాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ఇందిరమ్మ ఇళ్లు అంటూ రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఇండ్లంటూ కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేయడం తప్ప ఏ ఒక్క పేదకు ఇళ్లు కట్టించిన పాపాన పోలేదన్నారు. విద్య, వైద్యం కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు అవి అందని ద్రాక్షలా మారాయన్నారు. రాష్ట్రంలో వివిద శాఖల్లో 3 లక్షల వరకు ఉద్యోగాల ఖాళీలున్నాయని, జాబ్ క్యాలెండర్ మొక్కుబడిగా తప్ప చిత్తశుద్ది లేదన్నారు. ఈ పార్ములా కేసును విచారించి చర్యలు తీసుకోవాల్సింది పోయి ఆ కేసు చుట్టే రాజకీయాలను తిప్పడం వల్ల ప్రజా సమస్యలు చర్చకు రాకుండా చేస్తున్నారన్నారు. లిక్కర్ కేసులో బీఆర్ఎస్ను ఓడిరచామని, ఢల్లీలోనూ కేజ్రీవాల్ను ఓడిస్తామని సీఎం రేవంత్రెడ్డి ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ అవినీతిపై మాట కూడా మాట్లాడకపోవడం దేనిని సూచిస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు తీసుకురావాల్సిన అవసరముందన్నారు. గ్నతంలో సీపీఐఎం చేపట్టిన భూపోరాటాలు, సబ్ప్లాన్ సాధన ఉద్యమం, విద్యుత్ పోరాటాల వంటి సమరశీల పోరాటాలు నిర్వహించేందుకు అవసరమైన మౌళిక సమస్యలపై రాష్ట్ర మహాసభల్లో చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు.

మహాసభలకు విస్తృత ఏర్పాట్లు:చుక్కరాములు

సంగారెడ్డిలో తొలిసారి నిర్వహించనున్న సీపీఐఎం రాష్ట్ర మహాసభల జయప్రదం కోసం విస్తృత ఏర్పాట్లు జరుగ్నుతున్నాయని ఆహ్వాన సంఘం చైర్మన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. వెయ్యి మంది ప్రతినిధులు, ఆహ్వానితులు, విఐపీల కోసం వసతి, భోజనాలు, బస వంటి ఏర్పాట్లు జరుగ్నుతున్నాయన్నారు. పార్టీ శ్రేణులు, వాలంటీర్లు ఏర్పాట్లలో నిమగ్నుమయ్యారని పేర్కొన్నారు. 25న జరిగే బహిరంగ్న సభకు సీపీఐఎం పొలిట్బ్యూరో సభ్యులు ప్రకాశ్కరత్, బృందాకరత్, బీవీరాఘవులు, విజయరాఘవన్తో పాటు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీసభ్యులు చెరుపల్లి సీతారాములు, నాగ్నయ్య, బి.వెంకట్, సాయిబాబు వంటి కీలక నాయకత్వం పాల్గొంటుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, ఎం.అడివయ్య పాల్గొన్నారు.

## నాగల్ గిద్ధలో ఇందిరమ్మ మోడల్ హౌస్ స్థల పరిశీలన



నాగలిగిద్ద,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : నాగల్ గిద్ధ మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా చేపడుతున్నట్టు ఇందిరమ్మ గృహానికి సంబదించిన స్థలాన్ని సంగారెడ్డి జిల్లా హౌసింగ్ అధికారి చలపతిరావు సందర్శించారు.ఈసందర్భంగా ఇందిరమ్మ గృహానికి సరైన స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ స్పెషల్ ఏఈ సతీష్ , మాధవ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, స్పెషల్ ఆఫీసర్ బలరాం,ఎంపిడిఓ. మహేశ్వర రావు పాల్గొన్నారు.

## అంత్యక్రియలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నాగలిగిద్ద,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : నాగలి గిద్ద మండలం ఏస్గి గ్రామ తాజా మాజీ సర్పంచ్ రాజ్ కుమార్ పాటిల్ తండ్రి మరణించిన విషయం తెలుసుకొని వారి అంత్యక్రియల్లో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి విజయపాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సంతోష్ కుమార్ పటేల్, నందు పటేల్, లక్ష్మణ్ నాయక్, పర్లాద్ పటేల్, అశోక్ పటేల్, విఠల్ పటేల్, రమేష్ పటేల్ తదితరులు ఉన్నారు.

## సిపిఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు విజయవంతం చేయాలి



కంగ్టి,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : సిపిఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు విజయవంతం చేయాలి అని సిపిఎం కంగ్టి మండల శాఖ కార్యదర్శి సంగ్రామ్ కోరారు పార్టీ పిలుపులో భాగంగా పార్టీ జెండా ను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిపిఎం పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభలను ఈనెల 25 26,27, 28 తేదీలలో సంగారెడ్డి పట్టణంలో నిర్వహించడం జరుగుతుంది. దీనికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై బహిరంగ సభను మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కెపిఎస్ నాయకులు రాహుల్ సిపిఎం మండల నాయకులు సతీష్, దేవదాస్, సిద్దు, సీఎచ్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమాన్ని ఎల్ఐసికి అప్పజెప్పడం దారుణం

**- బీఎన్ఆర్కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్**

ఉమ్మడి వరంగల్ జిల్లా ,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : అసంఘటిత కార్మికులు నిర్మాణ రంగంలో తమ కష్టం ద్వారా సమాజానికి అండగా నిలుస్తున్నారు. నిర్మాణాల ద్వారా వస్తున్న 1% సెస్సు ద్వారా కార్మికుల సంక్షేమ నిధి ఏర్పడింది. ఈ నిధి కార్మికుల కుటుంబాలకు ఆసరాగా నిలుస్తోంది. అయితే, ఈ నిధిని దుర్వినియోగం చేస్తూ, కార్మిక సంక్షేమాన్ని మరుగునపెట్టే విధంగా కొన్ని చర్యలు జరుగుతున్నాయి. కార్మికుల సంక్షేమం కోసం రూపొందించిన చట్టాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు నిధులు జమ చేయాలని నిర్దేశించాయి. కానీ గత దశాబ్దంలో కార్మిక సంక్షేమ నిధులు ఇతర శాఖలకు మళ్లించడంతో సంక్షేమ పథకాలు ఆచరణలో అమలు కావడం లేదని చెబుతున్నారు. నిజమైన కార్మికులకు లబ్ధి అందడం కష్టమవుతోంది. దళారుల ద్వారా ఫిర్యాదులు పెరిగాయి.కరోనా కాలంలో కార్మికులపై అన్యాయం లాక్డౌన్ సమయంలో కార్మిక కుటుంబాలకు నెలకు కనీసం రూ. 1000 అందించాలని జాతీయ కార్మిక సంఘాలు పోరాటం చేశాయి. కానీ కార్మిక శాఖ ఏ మార్గదర్శకాలు జారీ చేయకపోవడం, నిధులను ఇతర ప్రయోజనాలకు మళ్లించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ. 1000 చొప్పున నిధులు పంపిణీ చేసినా, అసంఘటిత కార్మికుల కుటుంబాలు నిర్లక్ష్యం చేయబడ్డాయి.లేబర్ కార్డుల సమస్య నిర్మాణ కార్మికులు తమ పేర్లు కార్మిక సంక్షేమ మండలిలో నమోదు చేసుకోవడం లేదు. అసలు కార్మికులకు లేబర్ కార్డులు అందడం లేదు. కానీ వ్యాపారస్తులు, సంబంధం లేని వారికి లేబర్ కార్డులు ఉండటం తీవ్ర విమర్శలకు గురవుతోంది. సంక్షేమాన్ని ఎల్ఐసికి అప్పజెప్పడం దారుణం కార్మిక సంక్షేమాన్ని ప్రభుత్వాలు ఎల్ఐసి వంటి సంస్థలకు అప్పగించడం అసంగతమని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ చర్య పేద కార్మిక కుటుంబాలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని అంటున్నారు. అసంఘటిత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వాల బాధ్యత అని గుర్తించి, పారదర్శక విధానాలు అమలు చేయాలి.తక్షణ చర్యల అవసరం కార్మిక సంక్షేమ నిధుల పారదర్శక వినియోగం, లేబర్ కార్డుల సరైన పంపిణీ, దళారుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలి. అసంఘటిత కార్మికుల కుటుంబాలకు వెలుగులు నింపేలా చర్యలు చేపట్టడం మాత్రమే ప్రభుత్వాలపై నమ్మకాన్ని పెంచుతుంది అని అన్నారు.



## జహీరాబాద్ మాజీ ఎంపీ బిబి పాటిల్ ఆదేశాల మేరకు ఆర్థిక సాయం అందివేత



రాయికోడ్,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండల కేంద్రంలోని జహీరాబాద్ మాజీ ఎంపీ బిబి పాటిల్ ఆదేశాల మేరకు వికలాంగుడుగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని ఆందోల్ నియోజకవర్గం బిజెపి నాయకులు, జహీరాబాద్ ఎంపీ బిబి పాటిల్ ఆదేశాల మేరకు బాధితుడైన శ్రీనివాస్ ముదిరాజ్,పెరాలసిస్ తో బాధపడుతున్న సంగతి తెలుసుకొని శుక్రవారం రోజున నలభై వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. అలాగే ఆందోల్ నియోజకవర్గ నాయకులు రాయికోడ్ మండల నాయకులు తమ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆందోల్ నియోజకవర్గం ఇంచార్జ్ జగదీష్ పాటిల్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బస్వవరాజ్ పటేల్ ,నల్లంపల్లి మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి జిల్లా నాయకులు రవి, సందీప్ గౌడ్, సీనియర్ నాయకులు శంకర్ శ్రీశైలం మండల అధ్యక్షులు నాగరాజు, రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కిస్మత్ వాలా తెలుగు సినిమా సాంగ్స్ రికార్డింగ్ పూజ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ ఆదిత్య పర శ్రీ స్వామి



సంగారెడ్డి,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : డైరెక్టర్ వినయ్ బాబు నిర్మాత రాంబాబు కాంబినేషన్ లో వస్తున్న కిస్మత్ వాలా తెలుగు సినిమా సాంగ్స్ రికార్డింగ్ పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీ ఆదిత్య పర శ్రీ స్వామి . హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో మూవీ సాంగ్స్ రికార్డింగ్ నిర్వహించడం జరిగింది. అతిధులుగా బతుకమ్మ సినీ హీరో విజయ్ భాస్కర్ సామాజికవేత్త, డా: కోట ధన్ రాజ్ గౌడ్, సినీ యాక్టర్ సి న్ రెడ్డి నటుడు చందు తదితరులు పాల్గొన్నారు . సినీ డైరెక్టర్ వినయ్ బాబు మాట్లాడుతూ మంచి కథ అంశంతో ప్రేక్షకులని అలరించడానికి మీ ముందుకు వస్తున్నామని అన్నారు . డాక్టర్ కోట ధన్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ ఇంత గొప్ప అవకాశం ఇచ్చిన డైరెక్టర్ వినయ్ బాబు కు కృతజ్ఞతలు తెలియజేశారు.






## ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా చేసే పోరాటంలో ప్రజలు పాల్గొనాలి

**- సిపిఎం పార్టీ నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి.రమేష్**



నారాయణ ఖేడ్,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర మహాసభల సందర్భంగా శుక్రవారం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపు మేరకులినారాయణఖేడ్ సిపిఎం కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి.రమేష్ మాట్లాడుతూలి ఒకే దేశం ఒకే ఎన్నికల బిల్లును అమోదింపజేసేందుకు 189వ రాజ్యాంగ సవరణకు బీజేపీ శ్రీకారం చుట్టిందని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మహిపాల్ అర్జున్ సంతోష్ నర్సింలు సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన నీలం మధు ముదిరాజ్



పటాన్ చేరు,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : ఎస్సి ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర%శీ% క్యాలెండరు ను కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తన నివాసంలో ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం ఎస్సి ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవాన్ సుభాన్ సింగ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుర్రి చంద్రశేఖర్ జిల్లా అధ్యక్షులు పెద్దాపురం దుర్గయ్య, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి వసంత్ కుమార్ టీ డబ్యూ జె ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్గొయి ప్రభాకర్, పటాన్చెరు రిపోర్టర్ కిరణ్ కుమార్, పాల్గొన్నారు.




## పకడ్బందీగా సర్వే నిర్వహించాలి

**- అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్**



హత్నూర,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి రేషన్ కార్డులు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ శుక్రవారం అధికారులకు సూచించారు సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని గుండ్ల మాచినూర్ సర్వేను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలోని అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబాన్ని సర్వే నిర్వహించి రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు లేనటువంటి కుటుంబాలను సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక వెంట వెంటనే అందించాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి శంకర్ ఎంపీఓ గ్రామపంచాయతీ కార్యదర్శులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 15లక్షలరూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



రాయికోడ్,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజక వర్గం రాయికోడ్ మండల కేంద్రంలోలోని అగ్రికల్చర్ మార్కెట్ కార్యాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు 15 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో రాయికోడ్ తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్,రాయికోడ్ మండల యూత్ కాంగ్రెస్ తాజా మాజీ అధ్యక్షుడు అవుసలి ప్రభాకర్ ,రాయికోడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యేసయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్, సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్, సతీష్ కులకర్ణి, వెంకటేశం, షాపూర్ తాజా మాజీ సర్పంచ్ మారుతీరావు,శివకుమార్, దుర్గేష్,కిరణ్,నాయకులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ క్యాలెండర్ ఆవిష్కరణ



జోగిపేట,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పాండుగౌడ్ ఆధ్వర్యంలో హ్యూమన్ రైట్స్ క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తలారి నర్సింలు మాట్లాడుతూ ఉమెన్ రైట్స్ సూచనల మేరకు ప్రతి ఒక్కరికి అండగా నిలబడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు తలారి నర్సింలు. మెదక్ జిల్లా అధ్యక్షులు గర్గుల నర్సింలు. టేక్మాల్ మండల అధ్యక్షులు పవన్. జర్నలిస్ట్ లు సత్యం రాజు. టిఆర్ఎస్ మండల యువ నాయకుడు యాద గౌడ్. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు



ఉమ్మడి వరంగల్ జిల్లా,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) :హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలం, ముప్పారం గ్రామంలో ఉన్న శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం భూమి (సర్వే నంబర్ 420/ఆ, విస్తీర్ణం 2 ఎకరాలు 20 గుంటలు)పై దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు కీలక చర్యలు చేపట్టారు. జనవరి 17, 2025 న ఈ భూమిలో గ్రామస్థులు, అధికారుల సమక్షంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. దేవాదాయ శాఖ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ భూమిలో ఆక్రమణలు జరిపిన వారిపై లేదా బోర్డును తొలగించిన వారిపై దేవాదాయ చట్టం 30/1987 ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. దేవాలయ భూములను ఆక్రమణల నుండి రక్షించేందుకు ఈ చర్యలు చేపట్టడం జరిగింది. భూమి రక్షణకు సంబంధించి కీలకమైన ముందడుగు అని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్థులు, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.









Printed,Published and owned by Thallamalla Yadagiri,Printed at Jyothi Printers,Flat No.5-8-339,Shams nagar,B.T.S Dist - Nalgonda,Pin-508001, Telangana, Phone No: 9441284927,9701678784 Mail id : pengannews@gmail.com,RNI Regn No TELTEL /2015/61272